
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 9 ఆగస్టు 2025 పేజీలు : 10





3

## కట్టడి చేస్తున్నా.... గంజాయి గుబాళిస్తూనే వుందీ...!

## తెలంగాణ రాష్ట్ర మహిళ సోదరీమణులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు

**తెలంగాణ శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి**

నల్గొండ ఆగస్టు 08(ప్రజాజ్యోతి ప్రతినిధి)

: తెలంగాణ రాష్ట్ర మహిళ సోదరీమణులకు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అన్న చెల్లెళ్ళ అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అని



ఆయన చెప్పారు. రాఖీ పండుగను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్ర మహిళల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఆయన వివరించారు.

### బ్రిడ్జిలపై నుండి రాకపోకలపై ప్రజలు
# అప్రమత్తంగా ఉండాలి

- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు
- తహశీల్దార్ కార్యాలయంలో భూ భారతి దరఖాస్తుల పరిశీలించిన కలెక్టర్



3

మూసీ పరివాహక ప్రాంతంలో కాజ్ వేలు, వాగులు, బ్రిడ్జిలపై నుండి రాకపోకలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, డైవర్షన్ ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని, వరద ఉధృతి ఉన్నప్పుడు ఎవరినీ అనుమతిం చవద్దని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజున బీబీనగర్-పోచంపల్లి పరిసరాల మధ్యలో ఉన్న రుద్రవెల్లి వద్ద మూసి కాలువ వద్ద వరద ఉద్ధృతిని కలెక్టర్ పరిశీలించడం జరిగింది.

భూదాన్ పోచంపల్లి, ఆగస్ట్ 08 (ప్రజాజ్యోతి)



## భారీ వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

2

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.




## విద్యార్థులు సోదర భావంతో మెలగాలి

2

# రక్షా 'బంధం'

**-అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక**

**-నేడు రాఖీపౌర్ణమి**



2



ఏటా శ్రావణమాసంలో వచ్చేపౌర్ణమి తిథి రోజు రాఖీ జరుపుకుంటారు. శాస్త్రప్రకారం భద్రకాలం ముగిసిన తర్వాత రాఖీ కట్టాలి. ఈ తిథుల విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమ వుతున్నాయి. ఈ రాఖీపండుగ రోజున లక్ష్మీ నారాయణుడిని పూజించి రాఖీ కడితే శుభ ఫలితాలు ఉంటాయని చెబుతున్నారు .

# రక్షా 'బంధం'

## -అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక

## -నేడు రాఖీపౌర్ణమి ,

**నిడమనూరు,ఆగస్టు 08(ప్రజాజ్యోతి):**

ఏటా శ్రావణమాసంలో వచ్చేపౌర్ణమి తిథి రోజు రాఖీ జరుపుకుంటారు. శాస్త్రప్రకారం భద్రకాలం ముగిసిన తర్వాత రాఖీ కట్టాలి. ఈ తిథుల విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమ వుతున్నాయి. ఈ రాఖీపండుగ రోజున లక్ష్మీ నారాయణుడిని పూజించి రాఖీ కడితే శుభ ఫలితాలు ఉంటాయని చెబుతున్నారు .అ శ్రావణ పౌర్ణమి రోజు రాఖీ పండుగగా జరుపుకుంటారు. ఈరోజును సోదర సోదరీమణుల ప్రేమకు ప్రతీకగా భావిస్తారు. ఈ రక్షా బంధన్ పండుగను ఆగస్టు 9వ తేదీ దేశవ్యాప్తంగా జరుపుకోనున్నారు. అయితే.. ఈసారి ఆస్ట్రాలజీ ప్రకారం కొన్ని దశాబ్దాల తర్వాత ఈఏడాది రాఖీ పండుగ 2025 రోజున అరుదైన మహా సంయోగం ఏర్పడబోతుందట. 1930 తర్వాత ఈ ఏడాది 2025లో రాఖీ పండుగ రోజు ఏర్పడనుందట. వివరంగా చెప్పాలంటే 1930 ఏడాది ఎలాంటి యోగం అయితే ఉందో ఈ ఏడాది కూడా అలాంటి యోగమే ఏర్పడతుందట. అలాగే.. ఈ ఏడాది రాఖీ పండగ రోజు ఇతర శుభ యోగాలు కూడా ఉన్నాయని పండితులు చెబుతున్నారు.తిథి శనివారం తెల్లవారుజాము 3:04 గంటలకు ప్రారంభమై రాత్రి 11:55కు





ముగుస్తుంది. అయితే ఆ మధ్యలో భద్ర కాలం ఉదయం 5:53 నుంచి మధ్యా హ్నం 1:32 గంటల వరకు సోదరు లకు రాఖీ కట్టకూడదని పండితులు చెబుతున్నారు. మిగిలిన సమయం లో రాఖీలు కట్టవచ్చని పేర్కొంటున్నారు.శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమి తిథి ఆగస్టు 8వ తేదీన మధ్యాహ్నం 2.12 గంటలకు ప్రారంభం అవుతుంది. అనంతరం ఆగస్టు 9న మధ్యాహ్నం 1.24 గంటలకు శ్రావణ పౌర్ణమి తిథి ముగుస్తుంది. కాబట్టి రాఖీ పండుగను ఆగస్టు 9వ తేదీన నిర్వహించుకుంటారు. ఇక ఆగస్టు 9 రాఖీ పండుగ రోజున సౌభాగ్య యోగం కూడా ఏర్పడనుంది.

### -అన్నయ్య సన్నిధి అదే నాకు పెన్నిది..

'అన్నయ్యసన్నిధి అదే నాకు పెన్నిది.. కనిపించే దైవమే ఆ కనులలో సన్నిధి' అని ఓ చెల్లి తన సోదరుడి గురించి పాట పాడడంలో ఎంతో అర్థం ఉంది. తనను ప్రాణం కంటే మిన్నగా ప్రేమించే అన్నయ్యలంటే ప్రతీ చెల్లికి అభిమానమే. సోదరీసోదరుల ఆత్మీయతకు అద్దం పట్టేదే రక్షా బంధనం'. ఇంటి ఆడపడుచు మహాలక్ష్మి స్వరూపంగా, పరాశక్తికి ప్రతీకగా భావించే సంస్కృతి మనది. కష్టసుఖాల్లో మేము మీకు అండగా ఉన్నామన్న భరోసాను సోదరులు అక్కా చెల్లెళ్లకు కల్పించడమే రాఖీ బంధం. అన్నాచెల్లెళ్ల ఆత్మీయ చిహ్నానికి, వారి మధ్య అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమిని నేడు ఉమ్మడి జిల్లాలో ఘనంగా జరుపుకోనున్నారు. ఆక్కాచెల్లెళ్లు సోదరులకు రాఖీలు కట్టి మిఠాయి తినిపిస్తారు. తర్వాత వారు కానుకలు ఇస్తారు. ఇది వారి ప్రేమ, అనురాగానికి వారధిగా నిలుస్తుంది. సుదూర ప్రాంతాల్లో ఉన్న వారు ఆత్మీయులకు పోస్టు ద్వారా లేదా ఇతర మార్గాల ద్వారా రాఖీలను పంపారు. భారతీయ ధర్మశాస్త్రాల్లో తెలిపిన రక్షాబంధన్ రోజున సోదరు నికి తిలకధారణ గావించి అక్షింతలతో ఆశీర్వదించి రక్షణ కవచాన్ని కడుతుంది. ఇది దేవతారక్షగా కాపాడుతుందని వారి నమ్మకం.

### -దేవతల కాలం నుంచి..

శ్రీరామునికి కౌసల్య రాఖీ కట్టిందని, రాక్షసుడు విష్ణు భక్తుడైన బలికి మహాలక్ష్మి రాఖీ కట్టి మృత్యువు నుంచి కాపాడిం దాని, శకుంతల తన గారాల కొడుకు భరతునికి శత్రుభయం లేకుండా తాయిత్తు కట్టిందని కథలు ఉన్నాయి. దేవేంద్రుడు సకల రాక్షసుల మధ్య 12 ఏళ్లు మహాయుద్ధం జరిగింది. ఈ సందర్భంలో రాక్షస రాజు ముల్లోకాలను జయించాడు. పరిస్థితిని గుర్తించిన బృహస్పతి ఇంద్రునికి విజయం కల గాలని ఇంద్రాణితో రక్ష కట్టించాడు. ఇది



శ్రావణపౌ ర్ణమి రోజు వేద పండితుల మంత్రోచ్చారణలో జరిగిందని పురాణాలు చెబుతున్నాయి.

### -రాజుల కాలం నుంచి..

రాజుల కాలం నుంచి రక్షాబంధం గురించి అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి. అలెగ్జాండర్ ప్రేయసి రుక్సానా పురుషోత్తమునికి రక్షా సూత్రం కట్టినం దుకే అతన్ని విడిచిపెట్టాడు. హుమాయూన్ చక్రవ ర్తి రాణి కర్ణావతి రాఖీ పంపించి అతడి రక్షా పొం దింది. ఛత్రపతి శివాజీ భవానిదేవి ప్రసాదించిన ఖడ్గాన్ని పొంది వేద ధర్మరక్షణలకు ప్రతిన చేస్తూ రక్షా ధరించారనే కథలు ప్రచారంలో ఉన్నాయి. శ్రా వణపౌర్ణమిన రాఖీ కట్టడం వల్ల తల్లీబిడ్డకు, భార్య భర్తలకు తొలి దశ ఏర్పడింది. మలిదశలో సోదరీ సోదరునికి రక్షా కట్టడం జరిగింది. ఈ కాలంలో ప్రతీ మహిళా తనకు పరిచయం ఉన్న పురుషునికి సోదరభావంతో రాఖీ కట్టడం, రాఖీ పంపడం, రాఖీని అందుకున్న పురుషుడు ఆమెను సోదరిగా బహుమతులివ్వడం ఆనవాయితీగా వస్తోంది.

### -అన్నయ్య అంటే చాలా ఇష్టం-మంగ

మాఅన్నయ్య రాము అంటే చాలా ఇష్టం. ఉద్యోగ రీత్యా అన్నయ్య ఓ చోట,నేను ఇంటికి ఆశావర్కర్ గా విధులు నిర్వహిస్తున్న. నేను అన్నయ్య కోసం స్వగ్రామానికి వెళ్లి పండుగ రోజున అన్నయ్య రాఖీ కడుతాను

### -ఎక్కడున్నా తమ్మునికి రాఖీ కట్టుడే-అనుషా రెడ్డి

తమ్ముడు హైదరాబాద్ లో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు.చిన్ననాటి నుంచి తమ్ముడు సంతోష్ కు రాఖీ కడుతున్నాను.చదువు పూర్తయి,ఉద్యోగంలో చేరినా పండుగకు ఇంటికి వచ్చి, తమ్మునికి రాఖీ కడుతుంటాను. సెలవులు రావడంతో రెండు రోజులు ముందుగానే స్వగ్రామానికి వెళ్లి రాఖీ కడతాను .

### తమ్ముడికి రాఖీ కట్టాలి ..-కీర్తి

నేనే ఈ ఏడాది ఇంటర్మీడియట్ పూర్తిచేశాను. డిగ్రీ చేసేందుకు నల్లగొండ జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వచ్చింది. రెండురోజుల ముందే ఇంటికి వెళ్ళి తమ్ముడు అకాశ్ రెడ్డి కు రాఖీ పండుగ రోజున రాఖీ కట్టాను.

# విద్యార్థులు సోదర భావంతో మెలగాలి

## సౌమ్య విద్యామందిర్ లో రక్షాబంధన్, వృక్షాబంధన్ వేడుకలు




**చిట్యాల ఆగస్టు 08(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

విద్యార్థులు సోదరభావంతో మెలగాలని ఎస్ వీఎం పాఠశాల ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ అన్నారు. సోదర, సోదరీ బంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగ, వృక్షాబంధన్ ను చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ (ఎస్ వీఎం) పాఠశాలలో వేడుకలను శు క్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఉపాధ్యాయుల సమక్షంలో పాఠశాలలోని బాలికలు అందరూ నేను నీకు రక్ష.. నీవు నాకు రక్ష అంటూ బాలుర చేతికి రాఖీలు కట్టి, పరస్పరం మిఠాయిలు తినిపించుకొని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయినీలు ఉపాధ్యాయులకు రాఖీలు కడుతూ సోదర, సోదరీ భావాన్ని చాటుకున్నారు. అనంతరం వృక్షాబంధన్ లో భాగంగా పర్యావరణహితంగా తయారుచేసిన రాఖీలను పాఠశాల ఆవరణలోని చెట్లకు కట్టారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనురాగానికి రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. విద్యార్థుల మధ్య సోదర భావాన్ని పెంపొందించేందుకు గానూ పాఠశాలలో రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించామని తెలిపారు. రాఖీ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. వృక్షాలు, మొక్కలు మనకు అన్ని విధాలుగా జీవితాన్నిస్తున్నాయని, అవి లేకపోతే మానవులకు మనుగడ లేదని విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలకు రాఖీలు కట్టారు. మొక్కలను రక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. సాంప్రదాయాలను పాటించడంతో మానవత విలువలను పరిరక్షించుకోవచ్చన్నారు. చిన్నతనం నుంచి విద్యార్థులు మంచి ప్రవర్తన కలిగి సమాజం పై అవగాహన కలిగి ఉండాలన్నారు మంచి చెడులో తెలుసుకొని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, ఈరమల్ల లూసిక, మునుకుంట్ల వేణు, బెల్లంకొండ రాజేశ్వరి, మునుకుంట్ల స్వాతి, సూరోజు హర్షిణి, మేడిపల్లి పాల్గుణ, విద్యార్థులు ఆనంది, జ్యోతి, ఇందు, సుప్రీత్, శివతేజ, ప్రణీత్, దివ్యశ్రీ, వర్షిత, కార్తీక్ రిషాకుమారి, కావ్య, సహస్ర, హన్సిక, శృతి, శ్రీరామ్ పలువురు పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

హాలియా,ఆగస్టు8(ప్రజా జ్యోతి) :
గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.శుక్రవారం ఆమె నాగార్జునసాగర్ ఎడమ కాలువ పై ఉన్న ఎస్కేప్ చానల్స్ హాలియా 17 వ మైలు త్రిపురారం మండల పరిధిలోని పెద్దదేవులపల్లి 42 వ మైలు ను పరిశీలించి పరిశోధనలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో నీటి ప్రవాహాన్ని నియంత్రించేందుకు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.తక్షణమే నీటిని ఎస్కేప్ ఛానల్స్ ద్వారా స్ట్రీమ్ కు పంపించాలని తెలిపారు.భారీ వర్షాల వల్ల ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులు చెరువులు వద్ద వరద ప్రవాహం అధికంగా ఉందని వాటి వద్దకు ప్రజలు వెళ్లవద్దని సూచించారు. కార్యక్రమంలో ఆమె వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపీనాథ్, ఆర్ ఐ నవీన్ కుమార్ తదితరులు ఉన్నారు.

# కట్టడి చేస్తున్నా.... గంజాయి గుబాళిస్తూనే వుందీ...!

## మిర్యాలగూడ లో అంతర్ రాష్ట్ర గంజాయి ముఠా అరెస్టు
## 16 మంది నిందితుల నుండి 7.4 కిలోల గంజాయి పట్టివేత
## కారు, 3బైకులు, 10సెల్ ఫోన్లు స్వాదీనం

**మిర్యాలగూడ, ఆగస్టు 08,(ప్రజాజ్యోతి):**

పోలీసులు పకడ్బందీ తనిఖీలు, నిఘాతో కట్టుదిట్టంగా కట్టడి చేస్తున్నప్పటికీ... మిర్యాలగూడలో గంజాయి వాసనలు గుభాళిస్తూనే ఉన్నాయి. మిర్యాలగూడ రెండవ పట్టణ స్టేషన్, రూరల్ పరిధిలో గురువారం రాత్రి అంతర్రాష్ట్ర గంజాయి ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకొని 16 మంది నిందితుల నుండి 7.4 కిలోల గంజాయి, ఒక హ్యుందాయ్ కారు, మూడు బైకులు 10 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో కేస్ వివరాలను డీఎస్పీ కె రాజశేఖర్ రాజు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన భూక్య హనుమా నాయక్, సింగాల కాటంరాజు, నరసరావుపేట జిల్లా కారంపొడి కి చెందిన మద్దూరి చంటి లు మాదకద్రవ్యాలకు అలవాటు పడి, జల్సాల కోసం గ్రూపుగా ఏర్పడి ఒడిస్సా రాష్ట్రానికి చెందిన తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి రెండు తెలుగు రాష్ట్రాల్లో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ క్రమంలో మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామానికి చెందిన షేక్ రియాజ్, అహ్మద్ పురాకు చెందిన మహమ్మద్ హర్షద్ అయూబ్, మహమ్మద్ సలీం అక్తర్, సీతారాం పురం కు చెందిన మహమ్మద్ జునైద్ అలీ, తాళ్లగడ్డకు చెందిన షేక్ అఫ్రోజ్, కేశవపురానికి చెందిన కుర్ర సందీప్, సీతారాంపురం కు చెందిన ఎండి సోహెల్, ఎండి సమీర్, ఎస్.కె సమీర్, ఇందిరమ్మ కాలనీకి చెందిన ఎండి నసీరుద్దీన్ బాబా, రామచంద్ర గూడెంకు చెందిన ఖానాపురం శరత్ లతో పరిచయం ఏర్పరచుకొని, గంజాయి సరఫరా చేస్తూన్నారు. ఈ క్రమంలో ఈనెల 7వ తారీఖున హనుమ, కాటంరాజు, చంటిలు కారు,బైకులు పై 7.4 కేజీల గంజాయిని తీసుకుని మిర్యాలగూడ చేరుకొని రెండు గ్రూపులుగా విడిపోయి మిర్యాలగూడ చెందిన నిందితులకు గంజాయి అందజేస్తుండగా, పక్కా సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేసి నిందితులందరినీ అదుపులోకి తీసుకున్నారు. పట్టుపడ్డ నిందితుల్లో రియాజ్, హర్షద్ అయూబ్, జునైద్, ఆఫ్రోజ్ లపై పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయి ఉన్నట్లు డి.ఎస్.పి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి సేవించినా, అక్రమ రవాణాకు పాల్పడ్డా ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కేసును చాకచక్యంగా చేదించిన టూ టౌన్ సిఐ జెట్టి సోమనర్సయ్య, రూరల్ ఎస్ఐ ఎం లక్ష్మయ్య, టూ టౌన్ ఎస్ఐ బి రాంబాబు, హెడ్ కానిస్టేబుల్ ఎస్. యాదగిరి రెడ్డి, కానిస్టేబుళ్లు సూర బాలకృష్ణ అక్బర్ బాషా లక్ష్మయ్య రాజశేఖర్ సమాజ్ వెంకన్న మహేష్ సైదులు నాగరాజు రాములు నాయక్ సైదా నాయక్ లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, డిఎస్పి రాజశేఖర్ రాజు లు ప్రత్యేకంగా అభినందించారు.

# బ్రిడ్జిలపై నుండి రాకపోకలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు
## - తహశీల్దార్ కార్యాలయంలో భూ భారతి దరఖాస్తుల పరిశీలించిన కలెక్టర్

**భూదాన్ పోచంపల్లి, ఆగస్ట్ 08 (ప్రజాజ్యోతి)**

మూసీ పరివాహక ప్రాంతంలో కాజ్ వేలు, వాగులు, బ్రిడ్జిలపై నుండి రాకపోకలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, డైవర్షన్ ఏర్పాట్లు



పక్కాగా నిర్వహించాలని, వరద ఉధృతి ఉన్నప్పుడు ఎవరినీ అనుమతించవద్దని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజున బీబీనగర్-పోచంపల్లి పరిసరాల మధ్యలో ఉన్న రుద్రవెల్లి వద్ద మూసి కాలువ వద్ద వరద ఉధృతిని కలెక్టర్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గురువారం కురిసిన భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎలాంటి నష్టం జరగకుండా ఉండేందుకు జూమ్ మీటింగ్ ద్వారా జిల్లా అధికారులను అప్రమత్త చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు ఎలాంటి నష్టం జరగలేదని వర్షాలు ఆగిపోయేంతవరకు అన్ని శాఖలు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. హిమాయత్ సాగర్ లో నీటిని విడుదల చేసిన నేపథ్యంలో హైదరాబాద్ జిల్లాలో కురిసిన భారీ వర్షానికి మూసి వరద ప్రవాహం ఎక్కువ గా ఉందని నిన్న రాత్రి రోడ్డు పై నుండి వరద ప్రవాహం ఎక్కువగా ఉండటంతో రోడ్డును కూడా మూసివేశారని అన్నారు. రెవెన్యూ,పోలీస్ యంత్రాంగమంతా అప్రమత్తంగా ఉంటూ ఓవర్ ఫ్లో అవుతున్న చెరువులు వాగుల వద్ద అప్రమత్తంగా ఉండాలన్నారు. వాగులు వంకలు దాటనియ్యారాదని, ప్రవహిస్తున్న వరదనీటిలో వెళ్లకుండా చూస్తున్నారని తెలిపారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి వరద ప్రవాహం ఎక్కువగా ఉన్నప్పుడు రోడ్డు దాటడం లాంటివి చేసి ప్రమాదాలు తెచ్చుకోకూడదు అని తెలిపారు. ఇంకా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా రెవెన్యూ యంత్రంగా మొత్తంకూడా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. మూసీ నది నుండి ప్లాస్టిక్ సీసాలు, ప్లాస్టిక్ సంచులు వ్యర్థాలు తూముల వద్ద అడ్డుగా వచ్చాయని వాటిని వెంటనే క్లియర్ చేయాలని అధికారులను కోరారు. మనం ఎంత ప్లాస్టిక్ వ్యర్థాలు ఉపయోగిస్తున్నామో తెలుస్తుందని అన్నారు. గ్రామపంచాయతీలలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివాసాలు ఉండొద్దని అన్నారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా ప్రజలు కాచి చల్లార్చిన వాటర్ నే త్రాగాలన్నారు. గ్రామపంచాయతీ అధికారులు గ్రామాలపై నిరంతరం దృష్టి పెట్టి దోమలు ప్రబలకుండా వర్షపు నీరు నిలిచిన చోట ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. మూగజీవాలకు కూడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. అనంతరం భూదాన్ పోచంపల్లి మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి రెవెన్యూ సదస్సులో ఎన్ని దరఖాస్తులు వచ్చాయో పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని ఫైల్స్ క్లియర్ చేశారని, ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయో పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వేగంగా క్లియర్ చేయాలని తహసీల్దార్ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎస్,సి,గా పదవి బాధ్యతలు చేపట్టిన మల్లికార్జున రావు



**నాగార్జునసాగర్ ఆగస్టు 8(ప్రజా జ్యోతి)**

సాగర్ ప్రాజెక్టు సూపరెంటెంట్ ఇంజనీర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన మల్లికార్జునరావు,నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ ప్రాజెక్టు కు ఇప్పటివరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,ఇంచార్జ్ ఎస్ఈగా విధులు నిర్వహిస్తున్న మల్లికార్జున రావు,శుక్రవారం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సూపరెంటెంట్ ఇంజనీర్ గా బాధ్యతలు చేపట్టారు,ఇప్పటివరకు ఉన్న ఇన్చార్జి బాధ్యతలు పూర్తి కల్పించినందుకు, ప్రభుత్వానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రస్తుత ఇంచార్జ్ నుంచి పూర్తి బాధ్యతలు చేపట్టిన మల్లికార్జున రావు కి సిబ్బంది,మరియు పలు సంఘాల నాయకులు,ఆయన కు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా వరలక్ష్మి వ్రతం పూజలు



**రామన్నపేట ఆగస్టు 8 ప్రజా జ్యోతి**

రామన్నపేట పట్టణ కేంద్రంలో పవిత్ర శ్రావణ శుక్రవారం సందర్భంగాలవణం జానకి ఉపేంద్ర స్వగృహంలో ఘనంగా వరలక్ష్మి వ్రతం వేడుక నిర్వహించినారు. పూజకు విచ్చేసిన మహిళలు వైనాని అందించి ఆశీర్వాదాన్ని తీసుకున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 08 (ప్రజాజ్యోతి):**

కార్యకర్తలకు అండ సీఎం రిలీఫ్ ఫండ్ అని ఏఐసీసీ మాజీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిలు అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని వైట్ హౌజ్‌లో ఎంపీ రఘువీర్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు.కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా అధైర పడొద్దని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు పోతు భాస్కర్,అంజద్ అలీ, కక్కిరేణి శ్రీను, వేములకొండ పద్మ, ఎలిమినేటి అభినయ్, నాగుల వాసు,జావెద్ బేగ్,బాలు గౌడ్,శబరి, సాయినేత తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజల పక్షాన పండుగ సాయన్న పోరాటం ఆదర్శం....!

**- బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్**

**మిర్యాలగూడ, ఆగస్టు 08,(ప్రజాజ్యోతి):**



ఆనాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పేదల కోసం పోరాడి ఒక సరికొత్త బహుజన రాజ్యం స్థాపించడానికి తీవ్ర ప్రయత్నం చేసిన పండగ సాయన్న జీవితం ఆదర్శనీయమన్నారు బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ .స్థానిక పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహంలో సాయన్న జయంతి ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికిపూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ సాయన్న ముదిరాజ్ మహబూబ్ నగర్ జిల్లాలో ఒక సామాన్య ముదిరాజ్ కుటుంబంలోజన్మించాడని అతను మంచి పరాక్రమవంతుడు,బలశాలి అని అన్నారు.అతను ప్రజల పక్షాన నిలబడి ఆధిపత్య వర్గాలపై యుద్ధం చేశాడు.ఆ రోజుల్లో పెత్తందారులు,దేశ్ ముక్ల్, కరణం పటేల్,భూస్వాములు స్వైర విహారం చేస్తూ ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తూ వారి ఆధిపత్యానికి అడ్డు అదుపు లేకుండా పోతున్న తరుణంలో ఇవన్నీ చూసి సాయన్న ఒక దళాన్ని ఏర్పాటు చేసుకొని సొంతంగా ఆయుధాలు తయారు చేయడం నేర్చుకున్నాడని, అటు పిమ్మటధనవంతులన ు,భూస్వాములను, సంపన్నుల ఇళ్ల పైన దాడి చేసి గోదాములు పగలగొట్టి ధాన్యం బస్తాలు బయటకు తెచ్చి పేదలకుపంచేవాడని ఆ క్రమంలో పేద ప్రజలకు దేవుడయ్యారనిఅన్నారు.బడుగు బలహీన వర్గాలు అందరినీ ఏకం చేసి వారిని చైతన్యపరచుటలో విజయం సాధించాడని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యర్రబెల్లి దుర్గయ్య,రజక, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ బాలుర వసతి గృహ వార్డెన్ తరుణ్ కుమార్ , చంటి, గోపీచంద్, సాయి కిరణ్, జానకిరాముడు, కార్తీక్, గణేష్, జీవన్, వాసు, సాయి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ర పార్వతమ్మ కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం



**నార్కట్ పల్లి, ఆగస్టు 8 ( ప్రజా జ్యోతి ):**

మండల కేంద్రానికి చెందిన ప్రజ్ఞాపురం ఎర్రపార్వతమ్మ అకాల మరణం తో మృతి చెందగా ఆమె మృతదేహానికి కాంగ్రెస్ మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మేడ బోయిన రాంబాబు యాదవ్, ముక్కెర మహేష్, కొమ్మనబోయిన రాజు, మంటిపల్లి నాగరాజు, ప్రజ్ఞా పురం శీను, విజయ్, నరసింహ, మాదాసు నరసింహ, తెలుసు రి నరసింహ, దూదిమెట్ల వెంకన్న పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు దెబ్బతిన్న వరి పొలాలను ప్రభుత్వం ఆదుకోవాలి

**వాయిలసింగవరం గ్రామ రైతుల ఆవేదన**

**అనంతగిరి, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):**

అనంతగిరి మండలం వాయిలసింగవరం గ్రామ ఊర చెరువు మరియు చిన్న చెరువు క్రింద ఉన్న వరి పొలాలు కురిసిన భారీ వర్షానికి పూర్తిగా నష్టపోయాయి వరి పొలాల్లో ఇసుక మేటలు వేయడంతో రైతులు ఆవేదన వ్యక్తంచేశారు ఇటీవల వేల రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన వరిపంట దెబ్బతిని తీవ్రంగా నష్టపోయామని ప్రభుత్వం వెంటనే స్పందించి పంట నష్టం అంచనా వేసి రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలని రైతులు కొల్లు సుబ్బారావు, రేవూరి శ్రీనివాసరావు, కంటు శ్రీకాంత్, దాసరి లక్ష్మీనర్సు, జొన్నలగడ్డ సైదులు మరియు గ్రామ ప్రజలు కోరుతున్నారు



# వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మునగాల ఆగస్టు 8 ప్రజా జ్యోతి):-**

తెలంగాణ వ్యాప్తంగా రానున్న మూడు రోజులు విస్తారంగా వర్షాలు కురువనున్న నేపథ్యంలో మండల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని మునగాల మండల ఎస్సై ప్రవీణ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.వర్షం కారణంగా ప్రయాణ సమయంలో వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉన్నందున పరిమిత వేగంతో నడపాలని సూచించారు.చెట్ల కింద, పాడైన భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదన్నారు.అలాగే వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు కరెంట్ వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోవద్దన్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాల్వలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్లవద్దన్నారు. నదులు, వాగుల్లోకి చేపల వేటకు వెళ్లవద్దని తెలిపారు. పిల్లలను, వృద్ధులను ఒంటరిగా బయటకు పంపవద్దన్నారు. పోలీస్ శాఖ 24 గంటల పాటు అప్రమత్తంగా ఉంటుందని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కి కాల్ చేయాలని ఎస్సై మండల ప్రజలకు సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో కల్వర్టుల పరిసర ప్రాంతంలో ఉండవద్దని కోరారు. యువకులు చెరువులు వాగుల్లో చేపలు పట్టేందుకు వెళ్ళావద్దన్నారు. గొర్ల కాపర్లు అప్రమత్తంగా ఉండాలని చెట్ల ఉండకూడదని పేర్కొన్నారు.



# వెల్ఫేర్ బోర్డు నిధులు కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలి

**మునగాల ఆగస్టు 08 ప్రజా జ్యోతి):-**



వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమం కొరకు ఖర్చు చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మునగాల భవన నిర్మాణ కార్మిక సంఘం 5వ మండల మహాసభ సందర్భంగా కలకోవా, జగన్నాథపురం, నరసింహుల గూడెం, రేపాల, సీతనగారం, విజయ రాఘవపురం, గ్రామాలలో కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తూ ఆయా గ్రామాలలో భవన నిర్మాణ కార్మికులు ఏర్పాటుచేసిన సమావేశంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ లేబర్ కోడ్ అమలుకు వ్యతిరేకంగా కార్మికుల హక్కుల సాధన కోసం నాలుగు లేబర్ కోడ్ రద్దుకై కార్మిక వర్గం సిద్ధం కావాలని అన్నారు. భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ రంగ కార్మికుల కోసం వసూలు చేసిన సేస్ నిధులను వారికోసం వినియోగించకుండా ఇతర ఖాతాలోకి మళ్లించడం సరి అయినది కాదని అన్నారు. నిర్మాణ రంగా కార్మికుల ప్రయోజనాలు కోసం వారి నిధులను వారికే ఖర్చు పెట్టాలని కోరినారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గంట వెంకటేశ్వర్లు,మండల అధ్యక్షులు షేక్ దస్తగిరి, సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కోలా ఆంజనేయులు, మండల కార్యదర్శి నాగేంద్రబాబు, అల్లి నాగరాజు, వెంకటేశ్వర్లు, అయ్యన్న,రమేష్, వెంకయ్య, వీరబాబు, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

# మొదటి వర్ధంతి సందర్భంగా అనాధ ఆశ్రమంలో అన్నదానం

**కోదాడ టౌన్, ఆగస్టు 8 (ప్రజా జ్యోతి):**

కోదాడ మండల పరిధిలోని అశోక్ నగర్ లో గల శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల అనాధ ఆశ్రమంలో కోదాడ పీఎం శ్రీ జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కడారు రామకృష్ణ వారి తండ్రి కడారు పెద్ద పాపయ్య మొదటి వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థం పేద అనాధ పిల్లలకు అన్నదానం చేయడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని ప్రతి ఒక్కరూ వేడుకల పేరిట డబ్బు వృధా చేయకుండా పేద పిల్లలకు సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. భవిష్యత్తులో కూడా శనగల రాధాకృష్ణ అనాధ ఆశ్రమానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడారు వెంకటమ్మ, ధనలక్ష్మి, మోక్షిత, చంద్ర ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారం కోసం గడపగడపకు సీపీఐ(ఎం)

**నాంపల్లి, ఆగస్టు,08(ప్రజా జ్యోతి):**

మండలంలోని పసునూరులో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కారం కోసం గడపగడపకు సీపీఎం బృందం పర్యటించి, ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం 11ఏళ్ళుగా ప్రజా సమస్యలను పరిష్కరించకుండా పాలన కొనసాగిస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 మాసాలు గడిచిన ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు లేకపోవడంతో గ్రామాలలో ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదని, వెంటనే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. గత ఏడాది కాలంగా అధికారుల ఇన్చార్జి పాలనలో జవాబుదారితనం లోపించిందన్నారు.పల్లె వెలుగు బస్సులు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మారు మూల గ్రామాలకు పల్లె వెలుగు బస్సులు



పునరుద్ధరించాలని ఆయన అన్నారు.ఆగస్టు 12,13 న కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభలను ఘనంగా నిర్వహించాలన్నారు. క్యూబా సంఘీభావ నిధిని కార్మిక వర్గం నుండి వసూలు చేసి జిల్లా కేంద్రానికి పంపాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాంపల్లి నాంపల్లి మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, ముఖేష్, అందుగుల రాములు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ని కలిసి ఎమ్మెల్యే కుంభం

**వలిగొండ ఆగస్టు 8 ( ప్రజా జ్యోతి)**



భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను హైదరాబాదులోని సచివాలయంలో మర్యాదపూర్వకంగా ఆయనను అనంతరం భువనగిరిలో నూతన బస్టాండ్ నిర్మాణం కొరకు మరియు,నియోజకవర్గంలోని పలు గ్రామాలకు నూతన బస్సు సర్వీసులను ప్రారంభించాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే కుంభం శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

# అనాధలుగా మారిన ఆడపిల్లలకు ఆర్థిక సాయం అందజేత

**తుంగతుర్తి, ఆగస్టు 8, (ప్రజా జ్యోతి):**

తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన తడకమళ్ళ వెంకన్న అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందడంతో వారి ఇద్దరు ఆడపిల్లలు అనాధలుగా దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న వారికి శుక్రవారం నల్గొండ జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూ.6500 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని జిల్లా అధ్యక్షులు మాతంగి వీరబాబు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వెంకన్న కుటుంబానికి ఎల్లవేళలా అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయ శాఖ ఉద్యోగులు రంగోజు గిరిధర్ , మారం రాజ్ వంశీ , ఎండి నజీర్ , కత్తులనేతాజీ , వీరితో పాటు తుంగతుర్తి కి చెందిన మొగలగాని వంశీ గౌడ్, అంబటి రాములు, తడకమళ్ళ రవికుమార్, అంబటి ప్రసన్న పాల్గొన్నారు.



# మా కుటుంబానికి ఏ హాని జరిగినా వారిదే బాధ్యత



**కోదాడ టౌన్, ఆగస్టు 8 (ప్రజా జ్యోతి):**

నాకు గాని నా కుటుంబానికి గాని ఏ హాని జరిగినా గింజల రమణారెడ్డి, వెంపటి వెంకటేశ్వరరావులది బాధ్యత అని స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన రైస్ మిల్లు ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా గింజల రమణారెడ్డి, వెంపటి వెంకటేశ్వరరావులు నా వ్యాపార సంస్థలను, విద్యాసంస్థలను భ్రష్టు పట్టించే విధంగా అసత్య ప్రచారాలు, నిందారోపణలు చేస్తూ నన్ను పలు రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. వారికి ఉన్న సమస్య ఏమిటో పరిష్కరించుకోమని పలుమార్లు అవకాశాలు ఇచ్చినా వారు సమాధానమివ్వకపోగా, తమకు అన్యాయం జరిగిందంటూ ప్రచారాలకు మాత్రమే పరిమితమయ్యారన్నారు. వారు పరిష్కార దిశగా రాకపోవడంతో తాను వారి ఇద్దరినీ గురు, శుక్రవారాలలో బహిరంగ చర్చకు రావాలని పత్రికా ముఖంగా కోరానన్నారు. రెండు రోజులలో



ఇరువురు బహిరంగ చర్చకు రాకపోవడం విచారకరం. దీంతో వారికి నా వల్ల ఎలాంటి నష్టము, ఇబ్బంది కలగకున్నప్పటికీ నన్ను సమాజంలో దెబ్బతీసేందుకే అసత్య ప్రచారాలు, కుట్రలు చేస్తున్నారని భావిస్తున్నానన్నారు. వారి ఆగడాలకు పరాకాష్ట నాపై, నా కుటుంబ సభ్యులపై భౌతిక దాడులు చేసి, హత్యా ప్రయత్నం చేయడమన్నారు. వారిరువురూ బహిరంగ చర్చకు రానందున భవిష్యత్తులో నాపై అసత్య ప్రచారాలు, నిందారోపణలు చేయవద్దని, నా వ్యాపార సంస్థలకు విద్యాసంస్థలకు ఎలాంటి ఆటంకాలు కలిగించవద్దని, వారి వ్యవహార శైలి మార్చుకోవాలని కోరుతున్నానన్నారు. భవిష్యత్తులో నాకు గాని, నా కుటుంబానికి గాని ఎలాంటి ఇబ్బందులు, హాని జరిగినా వారిరూవూరు బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు .

# గ్రీన్ గ్రో పాఠశాలలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం, రక్ష బంధన్ వేడుకలు



**నల్గొండ ఆగస్టు 08(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గ్రీన్ గ్రో పాఠశాలలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం మరియు రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినిలు తమతోటి విద్యార్థులకు రాఖీలను కట్టి శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో వరలక్ష్మీ పూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రక్షాబంధన్ పండుగలో అన్నాచెల్లెళ్ల గొప్ప బంధాన్ని పిల్లలకు తెలియజేశారు. అనంతరం శ్రావణమాసంలో వచ్చే శుక్లపక్షం ముందు వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతం ఆచరించడం ద్వారా ప్రకృతి లో వచ్చే వాతావరణ మార్పులను తట్టుకొని ఆయు ఆరోగ్యాలు తో ఉంటామని, ధన, కనక, వస్తు లాభం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా ప్రస్తుత కంప్యూటర్ యుగంలో సంస్కృతి సాంప్రదాయాలను మర్చిపోతున్న తరుణంలో విద్యార్థి దశలోనే మన




సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలిపే ఉద్దేశంతో వరలక్ష్మీ వ్రతాన్ని పాఠశాల ఆవరణలో నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పోల గోవర్ధన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు కార్యక్రమంలో తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





# షీ టీమ్స్, సైబర్ నేరాలపై అవగాహన

**పెన్ పహాడ్ మండలం ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):**



ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు పెన్ పహాడ్ ఎస్ఐ గోపికృష్ణ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపైన, పోలీసు కళాభృందంతో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. హెడ్ కానిస్టేబుల్ ఆంగోతి యాదిగిరి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కే నరసింహ ఐపిఎస్ అధ్వర్యంలో షీ టీమ్స్, డ్రగ్స్,సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు,బ్యాంక్ ఖాతా,ఎటిఎం కార్డ్ వివరాలు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కాల్ కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి. విద్యార్థినిలు అందరూ క్రమశిక్షణ కలిగి, తల్లిదండ్రులను గురువులను గౌరవించి, ఉన్నత విద్యను అభ్యసించి మీ యొక్క లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు. ఆకతాయిలు ఎవరైనా అల్లరి పెట్టినట్లయితే వేధించినట్లయితే షీటీం కి సమాచారం ఇవ్వండి. మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్, కానిస్టేబుల్ వంశీ హోంగార్డు వెంకటరెడ్డి ,కళాబృందం ఇంచార్జి యల్లయ్య,సభ్యులు గోపయ్యచారి, గురులింగం, నాగార్జున,కృష్ణ, విద్యార్థినిలు మరియు బోధన సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదివారం రోజున పెద్దిరాజు పెద్దమ్మ, మరియు ముత్యాలమ్మ బోనాల పండుగ

**నార్కట్ పల్లి, ఆగస్టు8( ప్రజా జ్యోతి ):**



యాదవుల ఆరాధ్య దైవం పెద్దిరాజు పెద్దమ్మ, ముత్యాలమ్మ బోనాల పండుగను ఆదివారం పదవ తారీకు నిర్వహించనున్నట్లు.. గ్రామ పెద్ద గొల్ల కొమ్మనబోయిన మల్లేష్ యాదవ్, సారి గొల్ల దాసరి కృష్ణయ్య, తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలోని యాదవ సోదరులందరూ భక్తిశ్రద్ధలతో ఆదివారం 11 గంటల నుండి బోనం సమర్పించుటకు గ్రామ ప్రజలందరూ సహకరించాలని కొండపాకని గూడెం గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం పండుగ రోజు ఉండగా ముందుగా శనివారం రోజున గుడి శుభ్రం చేయుటకు గ్రామంలోని, ప్రతి ఇంటికి ఒకరు రావలసిందిగా వారు కోరుతున్నారు.

# ధర్మస్థలి ఘటన సమాజానికి మచ్చ

**-జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి**

హుజూర్ నగర్, ఆగస్టు 8 (ప్రజా జ్యోతి): ధర్మస్థలి ఘటన మానవ సమాజానికి మచ్చ లాంటిదని జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి అన్నారు. ధర్మస్థలి ఘటనను జాతీయ మహిళా సమాఖ్య ద్వారా తీవ్రంగా ఖండిస్తూ హుజూర్ నగర్ పట్టణంలో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై దాడులు మానవత్వాన్ని కలిచివేసే ఘటనలు ఇంకా జరగడం శోచనీయం అన్నారు. మహిళల భద్రత కోసం కఠిన చట్టాలు తీసుకురావడం వాటిని కఠినంగా అమలు చేయడం అవసరం అన్నారు. మహిళలను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని సూచించారు. మహిళల గౌరవం భద్రతను తుంగలో తొక్కే కూరమైన ఘటనలు మరలా జరగకుండా ఉండాలంటే, దోషులు ఏ స్థాయి వారైనా వెంటనే విచారణ జరిపి కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని



డిమాండ్ చేశారు. మహిళలపై పెరుగుతున్న దాడులను అరికట్టేందుకు మహిళా సమాఖ్య పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య నాయకురాళ్లు మునగ సామ్రాజ్యం, లింగమ్మ, శ్రీలత, నాగలక్ష్మి, అరుణ, వీరమ్మ, మంగమ్మ, మల్లమ్మ, మారమ్మ, లక్ష్మి, అరుణ, నరసమ్మ, దుర్గ, రేణుక, సాహితీ, శ్రీలత, వెంకటమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు .. ఎస్ ఐ. సాయి ప్రశాంత్

**హాలియా,ఆగస్టు8(ప్రజా జ్యోతి) :**

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు హాలియా ఎస్ ఐ. సాయి ప్రశాంత్ పేర్కొన్నారు. జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కొత్తపల్లి రైతు వేదికలో నిర్వహించారు. కార్యక్రమంలో ట్రాక్టర్ డ్రైవర్లు,లారీ డ్రైవర్లు,ఆటో డ్రైవర్లు వాహన దారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారులపై అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్,హెల్మెట్ ధరించని వారిపై, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. శాఖపరమైన చర్యలు కూడా తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా వాహనదారులకు డ్రైవర్లకు డాక్టర్ మంజుల కార్డియో పల్మనరీ రిఫసిటేషన్ పద్ధతిని ప్రదర్శన ద్వారా చూపించారు. ప్రమాదాల నివారణకు ప్రత్యేక గ్రామ కమిటీ వేయాలని సూచించారు. అనంతరం పోలీస్ జారుతి కళా జాతర బృందంచే సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా రహదారుల భద్రతపై ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఆర్ అండ్ బి హెడ్ కానిస్టేబుల్ రాజు,హాలియా హెడ్ కానిస్టేబుల్ అబ్బ గోని యాదయ్య,పోలీస్ సిబ్బంది,కళా జాతర బృందం తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతగా ఉండాలి

**- విద్యాధికారి బొల్లారం బిక్షపతి**

**హాలియా,ఆగస్టు8(ప్రజా జ్యోతి,) :**

విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతగా ఉండాలని నల్లగొండ జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి అన్నారు. శుక్రవారం హాలియా పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వండిన అన్నము కూరలను పరిశీలించారు. పరిశుభ్రమైన నాణ్యమైన ఆహార పదార్థాలను విద్యార్థులకు అందించాలని ప్రత్యేక అధికారి సూచించారు. స్టోర్ రూము వంటగది పాఠశాల పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం పాఠశాల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి విద్యార్థుల ప్రగతి పై సమీక్ష నిర్వహించారు. గుణాత్మకమైన విద్యను అందించాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి హైమావతి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళ రైతు కూలీలకు లంచ్ బ్యాగులు పంపిణీ

**హాలియా,ఆగస్టు8(ప్రజా జ్యోతి) :**

మండలంలోని మారేపల్లి గ్రామానికి చెందిన మహిళ రైతు కూలీలకు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆదేశాల మేరకు మారేపల్లి గ్రామానికి చెందిన మారేపల్లి యాదయ్య మహిళా రైతు కూలీలకు శుక్రవారం ఉచితంగా లంచ్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా బుసిరెడ్డి ఫౌండేషన్ తరపున పాండురంగారెడ్డి అనేక సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ఆపదలో ఉన్నవారికి తన వంతు ఆర్థిక సాయం అందిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే పలు ప్రభుత్వ పాఠశాల్లో చదివే విద్యార్థులకు పుస్తకాల బ్యాగులు లంచ్ బ్యాగులు పంపిణీ చేస్తున్నారు. గ్రామాలలో దేవాలయాల నిర్మాణానికి ఆర్థిక సాయం అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. మహిళ



రైతు కూలీలకు సైతం తన వంతు సాయం అందించాలని కోరికతో సాగర్ నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో మహిళ రైతు కూలీలకు మధ్యాహ్నం భోజనం తీసుకువెళ్లేందుకు లంచ్ బ్యాగులను గ్రామాల ఉన్న తన మిత్రులు శ్రేయోభిలాషుల ద్వారా పంపిణీ కార్యక్రమం చేపడుతున్నారు. ఇందులో భాగంగా మారేపల్లి గ్రామంలో మహిళ రైతు కూలీలకు లంచ్ బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ దేవస్థానం చైర్మన్ మెండే కొండలు,కుంచెం శివయ్య,మారేపల్లి క్రాంతి,రామగిరి మల్లేష్,గడిద నాగేష్,వింజమూరు ముత్తయ్య,గాయపాక బుజ్జయ్య, భీమ్లా,జావీద్ ఫౌండేషన్ కూలీలు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు






**మిర్యాలగూడ, ఆగస్టు 08,(ప్రజాజ్యోతి):**

జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయన్న భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండేందుకు మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం కంట్రోల్ రూమ్ ను సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు, విపత్తుల వలన ఇలాంటి నష్టం జరిగినా, సహాయ సహకారాలు కావాలన్నా 24 గంటలు అందుబాటులో ఉంచేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని 08689 295001 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసినట్లయితే అత్యవసర సేవలన్నీ అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట డి ఏ ఓ శ్రీనివాస్ శర్మ, సిబ్బంది ఉన్నారు.

# కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా సంక్షేమ అధికారి



**తుంగతుర్తి, ఆగస్టు 8,(ప్రజా జ్యోతి):**

తుంగతుర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ అధికారి (జి సి డి ఓ) పూలన్ శుక్రవారం తనిఖీ చేశారు. మధ్యాహ్నం సమయంలో మొదటగా సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా స్టోర్ ను పరిశీలించి సరుకులు అన్నీ ఉన్నాయా లేవా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. సరుకులు అయిపోతే వెంటనే కాంట్రాక్టర్ ద్వారా తెప్పించుకోవాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని తెలిపారు. అందరూ సమయపాలన పాటించాలన్నారు. పాఠశాలను పరిశుభ్రంగా ఉంచి విద్యార్థుల ఆరోగ్యానికి తోడ్పడాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ ఓ కల్పన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గంజాయి పట్టుకున్న పోలీసులు

నాగారం ఆగస్టు 8 ప్రజా జ్యోతి.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్తు పదార్థాల నివారణకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్న సమయం లో నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా క్రాస్ రోడ్లో శుక్రవారం పోలీస్ లు గంజాయి నీ పట్టుకున్నారు. పోలీస్ లకు అందిన నమ్మదగిన సమాచారం ప్రకారం చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు నాగారం బంగ్లా క్రాస్ రోడ్లో పట్టుకొని ఇద్దరి పై కేసు నమోదు చేసినట్లు సమాచారం.

# గురుకుల కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్ ప్రధానం



**నాగార్జునసాగర్ ఆగస్టు 8(ప్రజా జ్యోతి)**



మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల డిగ్రీ కళాశాలలో ఇంగ్లీష్ అధ్యాపకుడు కే.మహేందర్ కు ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది, ఈ సందర్భంగా శుక్రవారం డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాధవి లత,అధ్యాపక బృందం మాట్లాడుతూ పాలమూరు ఆణిముత్యం మహేందర్ కు డాక్టరేట్ రావడం సంతోషకరమన్నారు. ఆయన చేసిన పరిశోధన అంశం ఏ స్టడీ ఆన్ ద ప్రాబ్లమ్స్ ఫేసుడ్ బై ట్రైబల్ స్టూడెంట్స్ ఇన్ ఇంగ్లీష్ లెర్నింగ్ అందుకుగాను డాక్టరేట్ పొందడం జరిగింది. ఈ సందర్భంగా మహేందర్ ను అధ్యాపక బృందం అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్రలను జయప్రదం చేయాలి.

**నాగారం ఆగస్టు 8 ప్రజా జ్యోతి.**

ఆగస్టు రెండు నుండి పద్దెనిమిదో తేది వరకు జరిగే అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్రల ను జయప్రదం చేయాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ అమరుల త్యాగం వెలకట్టలేనిది అని అన్నారు. గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి చైతన్య యాత్రలను నిర్వహిస్తున్నామని అన్నారు. పెండింగ్ లో ఉన్న 12 కోట్ల 96 లక్షల ఎక్స్ గ్రేషియ నిధులను వెంటనే విడుదల



చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బత్తుల జనార్ధన్ బాలగని రేణుక మండల గౌరవ అధ్యక్షులు బాలగాని మురళి మండల కమిటీ నాయకులు మొగుల మహేష్ బుర్ర యల్ల గౌడ్ ఆకుల నాగయ్య బండి ఉప్పలయ్య పొదిలి లింగయ్య లోడే రవి నాతి ఉపేందర్ ఎరుకల వీరన్న చిత్తులూరి వెంకటయ్య మొల్కాపురి అవిలయ్య నాతి మధు తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో అత్యాధునిక కంటి వైద్యం

## జిల్లా లో మొదటి కంటి వైద్యానికి ఆరోగ్య శ్రీ, ఈ హెచ్ ఎస్ సేవలు

## - డాక్టర్ రవి కుమార్

**మిర్యాలగూడ, ఆగస్టు 08,(ప్రజాజ్యోతి):**

పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ పట్టణంలో అత్యధిక కంటి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు పట్టణానికి చెందిన ప్రముఖ డి.రవికుమార్. శుక్రవారం శ్రీలక్ష్మి సాయి మోడరన్ కంటి హాస్పటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, ఈ హెచ్ ఎస్ పై వైద్య సేవలు అందించేందుకు ఇటీవల ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన పేద ప్రజలు, ఉద్యోగస్తులు,పెన్షనర్లు, జర్నలిస్టులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని నగదు రహిత వైద్య సేవలు వినియోగించుకోవాలని కోరారు.



2011లో ఆసుపత్రి ప్రారంభించిన తాము ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే మొట్టమొదటిగా లేజర్ ట్రీట్మెంట్ ప్రారంభించామని తెలిపారు. ఇప్పుడు కూడా జిల్లాలోనే కంటి విభాగానికి జిల్లాలోనే మొట్ట మొదటి ఆరోగ్యశ్రీ, ఈ హెచ్ ఎస్ సేవలు తమ ఆసుపత్రికి రావటం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు ఓసిటి, రెటినల్ ఏంజియోగ్రామ్, లాంటి అత్యాధునిక పరికరాలతో మెరుగైన వైద్యం అందించేందుకు తమ ఆసుపత్రి లో ఏర్పాట్లు ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## –జిల్లా పంచాయతీ రాజ్ అధికారి యాదగిరి



మునగాల ఆగస్టు 8 (ప్రజా జ్యోతి):–

మునగాల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నర్సరీని జిల్లా పంచాయతీరాజ్ అధికారి యాదగిరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ప్రతి ఒక్కరూ పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పుల సంఖ్య ఓపీలు పెంచాలని, సిజనల్ వ్యాధులు ప్రబలకుండ ప్రజలకు అందుబాటులో ఉండి అవగాహన కల్పించాలని ప్రాథమిక వైద్యాధికారి రవీందర్ కు సూచించారు.



అనంతరం నర్సరీని పరిశీలించి ప్రతి ఒక్కరు విధిగా ఇంటిలో మొక్కలు నాటుకోవాలని వాటిని సంరక్షించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మునగాల ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ప్రాథమిక వైద్యాధికారి రవీందర్, గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమతంగా ఉండాలి : ఎమ్మార్వో వీరాబాయి



చౌటుప్పల్, ఆగస్టు 8 ( ప్రజ జ్యోతి )

యాదాద్రి భువనగిరి జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక దృష్ట్యా మండల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ ఎమ్మార్వో వీరాబాయి తెలిపారు. గురువారం రాత్రి కురిసిన వర్షానికి నేలపట్ల వర్కట్ పల్లి గ్రామాల మధ్య పొంగిపొర్లుతున్న ఈదుల వాగును శు క్రవారం రెవిన్యూ సిబ్బందితో కలిసి ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో వీరబాయి మాట్లాడుతూ ఈదుల వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎగువన పడుతున్న వర్షాలకు వాగుకు నీటి ప్రవాహం పెరగడంతో పొంగిపొర్లుతుంది. వర్షాలు కొనసాగనున్న నేపథ్యంలో వరద ఉధృతి పెరిగే అవకాశం ఉందని, రైతులు, వాహనదారులు వాగులు దాటే ప్రయత్నం చెయ్యరాదని ఆమె హెచ్చరించారు.

# అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

వలిగొండ ఆగస్టు 8( ప్రజా జ్యోతి)



అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకా రక్షాబంధన్. రక్షాబంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంధ్యాల పౌర్ణమి అని కూడా పిలుస్తారు. అన్న చెల్లెలు అక్క తమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకు గాని తమ్మునికి గాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్లు జరుపుకునే మహోత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ. కావున తమ సోదరీ సోదరీమణులు నీకు నేను రక్ష నాకు నీవు రక్ష అనే పవిత్రమైన బంధంతో ఈ పండుగను జరుపుకుంటారు.

# పోచంపల్లిలో భక్తిశ్రద్ధలతో సామూహిక వరలక్ష్మీ వ్రతములు

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 08 (ప్రజాజ్యోతి)



మండల వ్యాప్తంగా శ్రావణమాసం మూడవ శుక్రవారం పురస్కరించుకొని మహిళలు సామూహిక వరలక్ష్మీ వ్రతములు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండే మార్కండేయ దేవస్థానం, లక్ష్మీనారాయణ దేవాలయంలో పలు దేవాలయాలలో అమ్మవారి దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చి సుప్రభాతం, అమ్మవారికి పంచామృత అభిషేకము, అలంకరణ, నైవేద్యము, దర్శనము, అర్చనలు, గణపతి పూజ, స్వస్తివాచనము, మంటపారాధన, మంత్రపుష్పము, మంగళహారతి కార్యక్రమాలు వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య కనుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మునగాల మండల నూతన తాసిల్దార్ గా చంద్రశేఖర్

మునగాల ఆగస్టు 08 (ప్రజా జ్యోతి):–



మునగాల మండల పనిచేసిన తాసిల్దారుగా రామకృష్ణారెడ్డి సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం కలెక్టర్ కార్యాలయానికి బదిలీపై వెళ్లగా ఇన్చార్జి తాసిల్దారుగా కోదాడ ఆర్డీఓ కార్యాలయంలో డిఏఓగా పనిచేస్తున్న చంద్రశేఖర్ను నియమించగా శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా భూభారతి ఆపరేటర్ శ్రీశైలం మరియు కార్యాలయ జూనియర్ సహాయకులు నల్లమంద శ్రీను లను కూడా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రిపోర్టు చేయమని కలెక్టర్ ఆదేశించగా వారు కూడా శుక్రవారం కార్యాలయం నుండి రిలీవ్ అయ్యారు.

# భారీ వర్షం తో మూసి ఉధృతం రాకపోకలకు అంతరాయం

## భారీ వర్షాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి ఎస్సై యుగేంధర్ గౌడ్

వలిగొండ ఆగస్టు 8 (ప్రజా జ్యోతి)




మండల పరిధిలోని సంగెం గ్రామంలో భీమ లింగంకత్వ వద్ద గురువారం కురిసిన భారీ వర్షంతో మూసి ఉధృత రూపం దాల్చింది. దీంతో ఒక్కసారిగా సంగెం–బొల్లెపల్లి గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జి పై నుండి నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో వెంటనే స్థానిక ఎస్సై యుగేంధర్ గౌడ్ తమ సిబ్బందితో అక్కడకు చేరుకుని బారికేట్లు ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వర్షాలలో లోతట్టు ప్రాంతాలకు ప్రయాణం చేయకూడదని ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ఆయన సూచించారు.

# కుమ్మరి శాలివాహన సంఘ అభివృద్ధికి పాటుపడాలి

## – జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్

## పోచంపల్లి మండల శాలివాహన సంఘం నూతన కమిటీ ఎన్నిక

భూదాన్ పోచంపల్లి, ఆగస్ట్ 08 (ప్రజాజ్యోతి)

కుమ్మరి శాలివాహన సంఘ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. భూదాన్ పోచంపల్లి మండలంలో కుమ్మరి శాలివాహన సంఘ భవనములో శు క్రవారం మండల నూతన కమిటీని యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మరియు కో– కన్వీనర్ ఓరుగంటి గోపాల్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులుగా వంగూరి రాజు గౌరవ అధ్యక్షులు శనిగారం ఇస్తారి, వంగూరి పెంటయ్య ఉపాధ్యక్షులు గుండాల లింగ స్వామి, మరిపాల రమేష్, ప్రధాన కార్యదర్శి సిలువేరు బాల నరసింహ, సహాయ కార్యదర్శి చిలుకూరి వెంకటేశం, కొల్లూరి భాస్కర్, కోశాధికారి కామిశెట్టి రాజు సభ్యులుగా వంగూరి బాలయ్య, గంగాధరి సత్తయ్య, మరిపాల సోమయ్య, నడికుడి వీరయ్య, బండారి రాములు తీగుళ్ల బాలరాజు శనిగారం రమేష్ ఎన్నికయ్యారు. అనంతరం పలువురు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం వెంటనే నిర్మించాలి : భూతరాజు శ్రీహరి

**చండూరు ఆగస్టు 8 ( ప్రజా జ్యోతి):**



నల్గొండ జిల్లా చండూర్ మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాడి నేటికి 18 సంవత్సరాలు అవుతుంది. అయినప్పటికీ ఇప్పటివరకు సొంత భవనం లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యనకీ నిదర్శనం అని బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి అన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ డిగ్రీ కళాశాల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లు ఉంది తప్ప అభివృద్ధిలో ఎలాంటి మార్పు లేదు. కళాశాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురి అవుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది అని అన్నారు. మాటల్లో తప్ప చేతల్లో మాత్రం శూన్యం అని 3 కోట్లా నిధులు విడుదల అయినా కూడా అధికారుల రాజకీయ నాయకుల నిర్లక్ష్యం వల్ల వెనుకకుపోయాయని అన్నారు. ప్రభుత్వం స్పందించి డిగ్రీ కళాశాల పైన స్పష్టమైన హామీ ఇవ్వకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో బి జె వై ఎం ఆధ్వర్యం లో పెద్ద ఎత్తున్న ఆందోళన కార్యక్రమాలు చేయడానికి కూడా వెనకాడమని ప్రభుత్వానికి హెచ్చరించారు.

## స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట కలెక్టరేట్ ఆగస్టు 08(ప్రజాజ్యోతి):స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు.కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా ఎస్పి కే నరసింహ,జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్వాతంత్ర దినోత్సవం ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ వారు పరియడ్ కి సంబంధించి ఏర్పాటు చేయాలని,గ్రౌండ్ ఆర్%డ% బి శాఖ, స్టేజ్ ఏర్పాట్లు, స్వాతంత్ర సమరయోధుల జాబితా తయారు చేయాలని ఆర్డీవోకు సూచించారు, హెల్త్ డిపార్ట్మెంట్ హెల్త్ క్యాంపు పెట్టాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు,108 వాహనం అందుబాటులో ఉంచాలని, మున్సిపాలిటీ శాఖ వారు త్రాగు నీరు, శానిటేషన్ చేయాలని ఉపన్యాస ప్రతులు సిపిఓ తయారు చేయాలని,ఫైర్ డిపార్ట్మెంట్ ఫైర్ సేఫ్టీ పరికరాలతో సిద్ధంగా ఉండాలని,విద్యుత్ సరఫరా ఎలక్ట్రిసిటీ వాళ్ళు చూసుకోవాలని కలెక్టర్ అన్నారు.డిఆర్డిఏ,మెప్మా,బి డబ్ల్యు ఓ,విద్యాశాఖ,వ్యవసాయ శాఖ,పశుసంవర్ధక శాఖ,లేబర్,ఇండస్ట్రీస్ ,ఇరిగేషన్,హౌజింగ్, హెల్త్ డిపార్ట్మెంట్,ఫైర్, ఎస్సీ ఎస్టీ మైనారిటీస్, బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ల వారు తమ శాఖకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేయాలని, పోలీస్ డిపార్ట్మెంట్ వారు షీ టీమ్స్, భరోసా ఆయుధాలు స్టాల్స్ ఏర్పాటు చేయాలని, సాంస్కృతి కార్యక్రమాలు 25 నిమిషాలు మించ రాదని,బాల భవన్,ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు అవకాశం ఇవ్వాలని,కష్టపడి పని చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే ప్రశంస పత్రాలు ఇచ్చుటకు సంబంధించిన శాఖ అధికారులు ప్రతిపాదనలు పంపాలని,స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో తప్పనిసరిగా ప్రతి ఉద్యోగి పాల్గొనాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు,సూర్యాపేట ఆర్డిఓ వేణు మాధవ్, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హన్మంతరెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతములు

### చైర్మన్ మారగోని ఆంజనేయులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు

### అమ్మవారికి పంచామృత అభిషేకం, పాల్గొన్న డైరెక్టర్లు







**చిట్యాల ఆగస్టు 08(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

చిట్యాల కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో శ్రావణమాసం మూడవ శుక్రవారం పురస్కరించుకొని సామూహిక వరలక్ష్మీ వ్రతములు అత్యంత వైభవంగా జరిగాయి. ఉదయం నుండే అమ్మవారి దర్శనానికి భక్తులు తరలివచ్చారు. ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం సుప్రభాతం, అమ్మవారికి పంచామృత అభిషేకము, అలంకరణ, నైవేద్యము, దర్శనము, అర్చనలు, గణపతి పూజ, స్వస్తివాచనము, మంటపారాధన, మంత్రపుష్పము, మంగళహారతి కార్యక్రమాలు అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆచార్యత్వంలో వైభవంగా జరిగాయి. మహిళలు పెద్ద ఎత్తున విచ్చేసి సామూహిక వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్నారు. ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగయ్య, జిట్టా సాయిలు, వనమా నిఖిల్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. సీఐ నాగరాజు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. పుర ప్రముఖులు, వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నాయకులు, భక్తులు పందిరి రమేష్, వనమా వెంకటేశ్వర్లు, పాటి మాధవరెడ్డి, ఎద్దులపురి కృష్ణ, వల్లాల చంద్రయ్య, తేరటుపల్లి హనుమంతు, వేలుపల్లి వెంకటేశ్వర్లు, జిట్టా నగేష్, వాస విద్యాసాగర్, అవిసెట్టి శంకరయ్య, జిట్టా స్వామి, లక్ష్మి నరసింహ రెడ్డి, గ్యార మారయ్య, బూర్గు కృష్ణయ్య, వాస రామ్మోహన్, పుల్లెంల కోటయ్య, కూరెళ్ళ శ్రీనివాస్, బూర్గు దశరథ, పంతంగి వెంకన్న, మూడ వెంకటాద్రి, బొబ్బల పాండు రెడ్డి, ఉయ్యాల మల్లేష్, రేగొండి వేణుమాధవ్, దామనూరి సైదులు, ఏళ్ల వెంకన్న, చిత్రగంటి ప్రవీణ్, జిట్ట చంద్రకాంత్, తడక కృష్ణ, మహిళా భక్తులు కుమ్మర దేవి, నర్మద, నాగలక్ష్మి, జయశ్రీ, చంద్రకళ, మంజుల, కృష్ణవేణి, కవిత, సుజాత, స్వప్న, సునీత, లలిత, సహ అర్చకులు గోవిందు శర్మ, దుర్గేష్, శుభం మిశ్రా, సూరజ్ లు పాల్గొన్నారు.

## రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన గాంధీజీ విద్యార్థులు

**గాంధీజీ లో రాఖీ వేడుకలు**

**అనుబంధాలను పంచుకునే పండుగ రక్షాబంధన్**

**ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు..**

**చండూరు ఆగస్టు 8 ( ప్రజా జ్యోతి):**



స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు శుక్రవారం నాడు రాఖీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు రాష్ట్ర ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల బాలికలు బాలురకు రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ అనుబంధాలను పంచుకునే పండుగ రక్షాబంధన్ అని, అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ల అన్యోన్యత కు చిహ్నం ఈ పండుగని అన్నారు. రాఖీనాడు సోదరీమణులు తమ సోదరులకు చేతికి రాఖీ కట్టి, ఆశీర్వాదం పొందుతారని, తన చెల్లి లేదా అక్కకు సోదరులు కట్నం లేదా మంచి గిఫ్ట్ ఇస్తుంటారన్నారు. రాఖీ పండుగ అంటే అన్నాచెల్లెళ్ల కు, అక్క తమ్ముళ్ల కు చాలా ఇష్టమైన పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ భార్గవ్, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ

**హాలియా,ఆగస్టు 8(ప్రజా జ్యోతి) :**

అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పర్వదిన వేడుకలను శుక్రవారం విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు.విద్యార్థు నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మనిమిద్దరం దేశానికి రక్ష అంటూ రాఖీలు కట్టి శుభాకాంక్షలు చెప్పుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు సోదర భావంతో మెలగాలని సమాజంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సద్దల చెరువును సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 08 (ప్రజాజ్యోతి):**

సద్దల చెరువు పై ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటు చేయుటకి ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని సద్దల చెరువును జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సద్దల చెరువు కట్టపై మొక్కలు నాటాలని ఈసందర్భంగా అదనపు కలెక్టర్ అన్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ సి హెచ్ హన్మంత రెడ్డి, డి ఈ శ్రీనాథ్, ఏ ఈ సత్యారావు, అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మునగాల మండల ఇంచార్జ్ తాసిల్దార్ గా చంద్రశేఖర్

**మునగాల ఆగస్టు 08 (ప్రజా జ్యోతి):-**



మునగాల మండల తాసిల్దారుగా పనిచేసిన రామకృష్ణారెడ్డి సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం కలెక్టర్ కార్యాలయానికి బదిలీపై వెళ్లగా ఇన్చార్జి తాసిల్దారుగా కోదాడ ఆర్డీఓ కార్యాలయంలో డిఏఓగా పనిచేస్తున్న చంద్రశేఖర్ను నియమించగా శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా భూభారతి ఆపరేటర్ శ్రీశైలం మరియు కార్యాలయ జూనియర్ సహాయకులు నల్లమంద శ్రీను లను కూడా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రిపోర్టు చేయమని కలెక్టర్ ఆదేశించగా వారు కూడా శుక్రవారం కార్యాలయం నుండి రిలీవ్ అయ్యారు.

# ప్రమాదాలు నివారించుటకు రహదారి మూసివేత

**కోదాడ టౌన్, ఆగస్టు 8 ( ప్రజా జ్యోతి):**

ఎన్ హెచ్ 65 జాతీయ రహదారి పైన కోదాడ బైపాస్ కటకమ్మగూడెం ఎక్స్ రోడ్డు వద్ద రోడ్డు వెడల్పు కారణంగా రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్నాయి. రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని కటకమ్మగూడెం ఉత్తమ్ పద్మావతి నగర్ ఇతర గ్రామాల ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఈనెల 10వ తారీకు వరకు రోడ్డును మూసి వేసినట్లుగా పోలీసులు తెలిపారు. కావున వాహనదారులు ప్రజలు హుజూర్నగర్ ఫ్లైఓవర్ క్రిందగా సర్వీసులను మాత్రమే ఉపయోగించుకోవాలని కోదాడ శివ శంకర్ సూచించారు.



# నూతన తాహాసిల్దార్ గా శాంతి లాల్

**హాలియా, ఆగస్టు8(ప్రజా జ్యోతి) :**



అనుముల మండలం నూతన తాహాసిల్దార్ గా బి. శాంతి లాల్ శు క్రవారం సాయంత్రం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించినట్లుగా తెలిపారు. అనుముల తాహాసిల్దార్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన శాంతి లాల్ నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సూపరింటెంట్ బాధ్యతలు నిర్వహించి పదోన్నతి పై వచ్చారు. ప్రస్తుతం పని చేస్తున్న రఘు అదన్నపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# చెర్వుగట్టులో వైభవంగా వరలక్ష్మి వ్రతం



**నార్కట్ పల్లి, ఆగస్టు 8 ( ప్రజా జ్యోతి ):**

శ్రావణమాసాన్ని పురస్కరించుకుని చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం రోజున వరలక్ష్మి వ్రత వేడుకలను ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని సాముహిక వరలక్ష్మి పూజాతో పాటూ కుంకుమార్చన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. పూజల అనంతరం మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శర్మ, రాంబాబు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# వరసు సెలవులతో గ్రామాలకు జనాలు

## ఆర్టీసీ బస్టాండ్లలో పడిగాపులు

**హైదరాబాద్,**

ఈ నెల 9వ తేదీ శనివారం రాఖీ పండుగ నేపథ్యంలో అక్కాచెల్లెళ్లు తమ సోదరుల వద్దకు వెళ్లేందుకు పయనమయ్యారు. దీంతో ఆడబిడ్డలందరూ ఆయా బస్టాండ్లకు చేరుకుంటున్నారు. కానీ సరిపడా బస్సులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నగరంలోని ఎంజీబీఎస్ బస్టాండ్లో జిల్లాలకు వెళ్లే బస్సుల కోసం ప్రయాణికులు గంటల తరబడి వేచి చూస్తున్నారు. కానీ బస్సులు సమయానికి రాకపోవడంతో ఆర్టీసీ అధికారులపై ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం చేస్తున్నారు. పండుగల వేళ ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు ఏర్పాటు- చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. శ్రావణ శుక్రవారం, రేపు రాఖీ పండుగ, ఆదివారం కావడంతో విద్యార్థులు, ఉద్యోగులు కూడా తమ సొంతూర్లకు వెళ్లేందుకు బస్టాండ్లకు చేరుకోవడంతో ప్రయాణికులతో బస్టాండ్ ప్రాంగణాలు కిటకిటలాడుతున్నాయి. బస్సులు తగినన్ని లేకపోవడంతో ప్రయాణికులందరూ ఆర్టీసీ అధికారులను ఆరా తీసారు.

# సృష్టి ఫెర్టిలిటీ కేసు వ్యవహారం

## ఆరుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు

**విశాఖపట్నం,**

సృష్టి ఫెర్టిలిటీ- కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. శిశువుల అక్రమ రవాణా, మధ్యవర్తుల హస్తంతో నడిచిన ఈ అమానవీయ ఘటనలో అరెస్టుల పర్వం కొనసాగుతోంది. విశాఖ కేంద్రంగా జరిగిన ఈ స్కాంలో ఇప్పటి వరకూ ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా, హైదరాబాద్ పోలీసులు విచారణలో భాగంగా విశాఖలో ముగ్గురు మధ్యవర్తులు అయిన విజయ్, సరోజ, రత్నాను అరెస్టు చేశారు. ఈ మధ్యవర్తులు శిశువుల కొనుగోలు, అమ్మకాల్లో కీలకంగా వ్యవహరించినట్లు- ఆధారాలు లభించాయని సమాచారం. సృష్టి ఫెర్టిలిటీ- సెంటర్ వ్యవహారంలో నవజాత శిశువులను పేద కుటు-ంబాల నుంచి తీసుకొని దరఖాస్తు చేసుకున్న జంటలకు పెద్ద మొత్తాలకు విక్రయించినట్లు- పోలీసులు గుర్తించారు. ఇది పూర్తిగా వ్యాపార ధోరణితో నడిచిన శిశువుల అక్రమ ముఠాగా భావిస్తున్నారు. ఈ కేసులో మరొక షాకింగ్ విషయమేమిటంటే, డాక్టర్ నమ్రత స్నేహితులు అయిన డాక్టర్ రమ్య, డాక్టర్ రవిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరూ శిశువుల అక్రమ రవాణా వ్యవహారంలో ప్రత్యక్ష, పరోక్షంగా భాగమయ్యారన్న ఆరోపణలపై అరెస్ట్ చేశారు. డాక్టర్ రవి, ప్రస్తుతం కేజీహెచ్ ఆసుపత్రిలో అనస్థీషియా విభాగంలో పని చేస్తున్నారు. ఇటు-వంటి బాధ్యత గల స్థాయిలో ఉన్న వైద్యులు కూడా అక్రమ కార్యకలాపాల్లో నిమగ్నమయ్యారన్న ఆరోపణలు ప్రస్తుతం చర్చనీయాంశ మవుతున్నాయి. ఈ కేసులో ఇంకా పలువురిపై అనుమానాలు ఉన్నాయని, వీరిలో కొంతమంది రాజకీయ, సామాజికంగా బలమైన వారిగా ఉన్నారని పోలీసులు భావిస్తున్నారు. విశాఖలో ఇంకా అరెస్టులు పెరిగే అవకాశం ఉందని పోలీస్ వర్గాలు వెల్లడించాయి.

# ఆవరిస్తున్న క్యుములో నింబస్

## భారీ వర్షాలు పడతాయని హెచ్చరిక

**హైదరాబాద్,**

రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. అయితే దక్షిణ తెలంగాణకు భారీ వర్ష సూచన ఉన్నట్లు-వాతావరణ శాఖ తెలిపింది. ఉపరితల ఆవర్తనంతో మరో నాలుగు రోజులు వానలు దంచికొట్టనున్నాయని పేర్కొంది. నల్లగొండ, యాదాద్రి, నాగర్‌కర్నూల్, వనపర్తి, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లోనే బయటకు రావాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇక క్యుములో నింబస్ మేఘాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇవాళ సాయంత్రం, రాత్రి సమయాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. శుక్రవారం సాయంత్రం కూడా నగరంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. నిన్నటి అంత వర్షం కురిసే అవకాశం లేదని స్పష్టం చేశారు. మధ్యాహ్నం వరకు ఎలాంటి వర్ష సూచన లేదన్నారు. సాయంత్రం వేళ పలుచోట్ల ఉరుములు, మెరుపులు సంభవించనున్నాయి.

మరో ఐదు రోజులపాటు- తెలంగాణలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. 9, 10 తేదీల్లో నల్గొండ, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట్, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. 11, 12వ తేదీల్లో తెలంగాణవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. 13వ తేదీన తెలంగాణలోని అన్ని జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.